విశాలాంధ్ర గుంటూరు జిల్లా

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కిలారి

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణంలోని శ్రీ సాక్షి భావనారాయణ స్వామి దేవస్థానం ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపం, యాగశాల, టికెట్ కౌంటర్, ప్రసాదం, హోమశాలను బుధవారం పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన వాటిని సక్రమంగా వినియోగించి భక్తులకు అందుబాటులో సౌకర్య వంతంగా ఉండేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు రమణమ్మ, తుల్లిమిల్లి శ్రీనివాస్, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, వైసీపీ నాయకులు, అర్చక స్వాములు పాల్గొన్నారు.

లోకేష్ సహకారంతో టిఫిన్ బండి అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో తాడేపల్లి సులకపేటలో టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు ఆధ్వర్యంలో బుధవారం కంచర్ల రామారావుకి టిఫిన్ బండి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగుల్ మీరా, చాంద్ బాషా, గోలి శౌరి, కాటబత్తుని నిర్మల, శ్రీను, సైదా, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి సీతానగరం 20వ వార్డులో టీడీపీ ఎస్టీ సెల్ మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ఇట్టా భాస్కర్ ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోటాబత్తుని శ్రీనివాస్, దర్శి హరికృష్ణ, గాదే శివ, పువ్వా హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థికి బాక్సింగ్‌లో బంగారు పతకం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక యనమదలలో గల గుంటూరు ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదువుతున్న కూచిపూడిలో హోనాకు విజయవాడ లయోలో కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ వారి ఆధ్వర్యంలో అండర్ 17 క్యాటగిరి 45 టు 50 కేజీ బాక్సింగ్ పోటీలో పాల్గొని బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో కూడా పోటీ చేసి ఇంకా పతకాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కోయి శేఖర్, డైరెక్టర్ గోగినేని సాంబశివరావు, పాలిటెక్నిక్ ఇన్‌చార్జ్ పి.అప్పిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఎం.సూర్యప్రకాష్, ప్రిన్సిపాల్ కె.రామ్ కోటయ్య పాల్గొన్నారు.

కోడూరు రాజేశ్వరికి ఘన నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : సీపీఐ సభ్యురాలు కామ్రేడ్ కోడూరు రాజేశ్వరికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, టీడీపీ తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ ఘనంగా నివాళులర్పించారు. మంగళగిరి నగరంలోని నాలుగవ వార్డ్ మైలార్ నగర్‌లో గల సీపీఐ సీనియర్ నాయకులు కోడూరి సాంబశివరావు సతీమణి కోడూరు రాజేశ్వరి సంస్మరణ కార్యక్రమం జరిగింది. తొలుత ఆమె చిత్రపటానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి పత్తెవరపు వెంకట శివప్రసాద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వర రావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, జాలాది జాన్ బాబు, గుంటక సాంబిరెడ్డి, జావ్వాది సాంబశివరావు, దొడ్డి ఈశ్వర రావు, తుడిమెళ్ళ వెంకటయ్య, ఎస్‌కే మదీనా బాబు, మరియదాసు, ముక్కంటి, గోహార్ జానీ, బాపనపల్లి శంకర్రావు, కోటేశ్వరరావు, సీపీఎం నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, టీడీపీ పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

రైతులకు రాయితీపై శనగల పంపిణీ

విశాలాంధ్ర-శావల్యాపురం: ప్రత్యామ్నాయ పంటలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం రాయితీతో శనగలను రైతు భరోసా కేంద్రాల ద్వారా పారదర్శకంగా రైతులకు అందజేస్తున్నామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని వేల్పూరు రైతు భరోసా కేంద్రంలో శనగల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీతో అందచేసే శనగలు ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఓ రామినేని రామారావు మాట్లాడుతూ మండలానికి 43 టన్నులు శనగలు మంజూరు అయ్యాయని తెలిపారు. క్వింటా శనగలు రూ.8100 ఉండగా 40 శాతం రాయితీ పోను రైతులకు క్వింటా రూ. 4860లకు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి ముండ్ల మూరి సుహాసిని అనిల్ కుమార్, సర్పంచ్ రంతు శ్రీనివా సరావు, వైయస్సార్ సిపి నాయకులు స్వర్నాల వెంకట్రావు, తుమాటి కబ్బారావు, ముంద్రు సాంబశివరావు, లింగా శ్రీనివాసరావు, ముంద్రు రాఘవరావు, మారిశెట్టి ప్రసాద్, ఆలపాటి సాంబశివరావు, గట్టుపల్లి వీరాస్వామి, స్వర్నాల నాగేశ్వరరావు, బొల్లికొండ బ్రహ్మనందం, ఎఈఓ పూరేటి ఆశోక, పంచాయతీ కార్యదర్శులు కోమటినేని అశోక్ చౌదరి, ఆళ్ళ యుగంధర్, ఎంపిఈఓ రేగళ్ళ హరిబాబు, రైతులు పాల్గొన్నారు.

171 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-చేబ్రోలు : 171 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎ.మురళీకృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని గుండవరం, గొడవరు గ్రామాల్లో బుధవారం ఉచిత గుండె వైద్య పరీక్షలు నిర్వహించారు. బజరంగ్ ఫౌండేషన్, మైడ్ వైద్యశాల సంయుక్తంగా ఉచిత గుండె వైద్య పరీక్షలు శిబిరాన్ని నిర్వహించారు. బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎ.మురళీకృష్ణ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించాలని సంకల్పంతో ఈ వైద్య శిబిరాలు నిర్వహించామన్నారు. ప్రతిఒక్కరూ గుండెకి సంబంధించిన సమస్యలు ఉన్న వెంటనే వైద్యులు సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలపైకి వస్తాయని తెలిపారు. గుండవరం, గొడవరు గ్రామాలకు చెందిన ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించేందుకు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధుల భాగస్వామ్యంతో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 లోని అన్ని ప్రక్రియలు సక్రమంగా ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావుతో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌ఎస్‌ఆర్ 2024 ఓటర్లకు సంబంధించి వచ్చిన అన్ని క్లయిమ్‌లను ఎప్పటికప్పుడు ఈఆర్వోలు క్షేత్రస్థాయిలో బీఎల్వోల ద్వారా సక్రమంగా విచారించి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎన్నికల సంఘం ఈఆర్వో నెట్‌లో అప్లోడ్‌కు అనుమతి మంజూరు చేసిన వెంటనే వివరాలను ఆన్లైన్‌లో అప్లోడ్ చేయటం జరుగుతుందన్నారు. ఈవీఎంలను ఎన్నికలకు సిద్ధం చేయటానికి నిర్వహిస్తున్న ఫస్ట్ లెవల్ చెకింగ్ ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా కొనసాగుతున్నదన్నారు. సమావేశంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ కళ్యాణి, తహశీల్దార్లు రాం ప్రసాదు, ఫణీంద్ర బాబు, జీఎంసీ డిప్యూటీ కమిషనర్ బి శ్రీనివాస్, డీసీపీ కోటయ్య పాల్గొన్నారు.

కరెంటు చార్జీలను వ్యతిరేకించండి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య

విశాలాంధ్ర-మంగళగిరి : పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో బుధవారం మంగళగిరి విద్యుత్ ఏఈ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచి విద్యుత్ వినియోగదారులపై వేల కోట్ల రూపాయలు బారాలు మోపిందని విమర్శించారు. అనంతరం విద్యుత్ ఏఈ వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, జాలాది జాన్ బాబు, మానికొండ దాంగే, గుంటక సాంబిరెడ్డి, జవ్వాది సాంబశివరావు, తుడిమెల్ల వెంకటయ్య, దొడ్డి ఈశ్వరరావు, పంతగాని మరియదాసు, ముక్కంటి, బుర్ల శ్రీనివాసరావు, గోహార్ జానీ, ఆళ్ళమూడి హనోక్ బాబు మత్తే అభిషేక్, సీపీఎం సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ, మంగళగిరి పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, పట్టణ నాయకులు కె.ఏడుకొండలు, జె.శివ భవన్నారాయణ, ఎన్.వెంకటేశ్వరరావు, సీపీఐ(ఎంఎల్) నాయకులు కె.కోటేశ్వరరావు, ఎ.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

2024లో వైసీపీదే అధికారం

విశాలాంధ్ర-తాడికొండ : 2024 అసెంబ్లీ ఎన్నికలలో వైసీపీదే అధికారమని రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి జోస్యం చెప్పారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ శిరిడి సాయిబాబా కళ్యాణ మండపం ఆవరణలో బుధవారం వైసీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అయోధ్య రామిరెడ్డి మాట్లాడారు. ఈ నెల 26న తెనాలిలో బస్సు యాత్ర ప్రారంభం అవుతుందన్నారు. తాడికొండ నియోజకవర్గంలో జరిగే బస్సుయాత్రను జయప్రదం చేయాలని కోరారు. 2019లో జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నాలుగున్నర సంవత్సరాల కాలంలో 98 శాతం పూర్తి చేసామన్నారు. 2019లో చూపిన చొరవ 2024లో కూడా చూపించాలని కోరారు. వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని సంక్షేమ పథకాలు అమలు కాలేదని అన్నారు. నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందాలంటే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

విశాలాంధ్ర, తెనాలి : జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. వైఎస్సార్ సిపి పరిపాలనలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల వారికి పార్టీలకతీతంగా సహాయ సహకారాలు అందిస్తుందని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెనాలి పట్టణం, ముత్తెంశెట్టిపాలెంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జనరల్ ఓపి 135 మంది, గైనకాలజి ఓపి 39మంది, ఫిజీషియన్ ఓపి 59మంది, ఆప్తమలజి ఓపి 121మందిని పరీక్షించి మందులను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం.జశ్వంతరావు, మున్సిపల్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, డా.టి.చంద్రశేఖర్, డా.డి.కిషోర్‌కుమార్, నాయక్, శివగణేష్, పున్నారెడ్డి, దాసరి వీరవసంతరావు, హెల్త్ ఆఫీసర్ కారుమూరు హెలెన్ నిర్మల, మున్సిపల్ అధికారులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గల్లంతయిన ప్రవీణ్ మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-ఈపూరు : మండలంలోని ఊడిజర్ల సమీపంలో నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువలో గత సోమవారం గల్లంతయిన ఆంధ్రా ప్రవీణ్ అనే వ్యక్తి మృతదేహం బొల్లాపల్లి మండలంలోని మూగచింతలపాలెం గ్రామ సమీపాన బుధవారం కాలువ నీటిపై తేలియాడుతూ ఉండడంతో గాలింపు చర్యలు చేపట్టిన ఈపూరు ఎస్సై మహమ్మద్ ఫిరోజ్ మృతదేహాన్ని బయటకు తీయించి వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం అనంతరం యువకుడి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

ఒక రూపాయి ఖర్చు లేకుండా జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు వైద్యం

విశాలాంధ్ర-తుళ్లూరు : ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. తుళ్లూరు మండలం పెద్దపరిమిలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైద్యం కోసం కార్పొరేట్ వైద్యశాలకు వెళ్తే వేలాది రూపాయలు ఖర్చు అవుతాయని ఆ విధంగా కాకుండా పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. మనం ఉండే ప్రాంతానికి నిపుణులైన వైద్యులు వచ్చి ఉచితంగా పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు అందజేస్తున్నారని తెలిపారు.

సవాళ్లను అధిగమించి అభివృద్ధి వైపు పయనించాలి

విశాలాంధ్ర-గుంటూరు : మన దేశ పురోగతికి ఆటంకం కలిగించే సవాళ్లను అధిగమించి అభివృద్ధి వైపు పయనించాలని పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ చీఫ్ జనరల్ మేనేజర్ బీఎమ్ పట్నాయక్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏఐసీటీఈ ఏర్పాటు చేసిన 'ద రోల్ ఆఫ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ-ద జర్నీ అండ్ ఫ్యూచర్ ఎక్స్‌పెక్టేషన్స్ ఫర్ వికాసిత్ భారత్-2047/డెవలప్డ్ భారత్-2047' అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీఎమ్ పట్నాయక్ మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశం ఆర్థిక వృద్ధి, సామాజిక, సాంకేతిక పురోగతి, స్థిరమైన అభివృద్ధి కోసం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించడం ద్వారా యువత చురుకుగా పాల్గొనడానికి రోడ్‌మ్యాప్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

మొక్కలు నాటి సంరక్షిద్దాం

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి, ఆటోనగర్ సమీపంలో బుధవారం రోటరీక్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. రోటరీక్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు పావులూరు రాంబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా 50 వేలు రూపాయల విలువ చేసే మొక్కలను నాటడం జరిగింది. రొటీరియల్ కృష్ణచైతన్య ఆర్థికసహాయం చేశారని చెప్పారు. రాబోయే రోజులలో మరిన్ని మొక్కలు నాటే కార్యక్రమాలను క్లబ్ తరుపున చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ పర్యావరణంలో వచ్చినటువంటి మార్పుల వలన వాతావరణం పెనుమార్పులు వచ్చాయని దీనిని నియంత్రించడానికి మొక్కలు ఎక్కువగా పెంచవలసిన బాధ్యత మనందరి మీద ఉందని తెలిపారు. రొటీరియల్ కృష్ణచైతన్య మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నల్లూరి వెంకటేశ్వరరావు, కోశాధికారి కెవిఎల్ జగదీశ్వరాంబ, డా.జీవనలత, డా.శరత్‌రాజ్, కొఠారి రమేష్, శంకరయ్య, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారు

- కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలంతా అండగా ఉన్నారని ఆయన నిర్దోషిగా త్వరలోనే బయటకు వస్తారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆశాభావం వ్యక్తం చేశారు. 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా 36వ డివిజన్ అధ్యక్షుడు సింగంశెట్టి వీరయ్య నేతృత్వంలో బుధవారం మారుతీనగర్ నాయీ బ్రాహ్మణ కాలనీ ఆర్చి వద్ద నుండి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వివరిస్తూ ప్రతి ఇంటా ప్రజలను కలిసి కరపత్రాలు, బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలు అందజేశారు. కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ చంద్ర బాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించడం సీఎం జగన్ పైశాచిక ఆనందానికి నిదర్శనమని, ఆయన చేస్తున్న అరాచకాలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో పాకలపాటి శ్రీకాంత్, షేక్ రఫీ, వల్లమ్ శెట్టి వీరయ్య, రుస్తుం బాబు, జానా సుబ్బారావు, కందిమళ్ల ఈశ్వర్, ఆనంద్ రావు, సాంబశివరావు, ఖాదర్ బుడే, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి రోడ్డు విస్తరణకు గ్రీన్ సిగ్నల్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి ప్రజలు ఎదురుచూస్తున్న తెనాలి రోడ్డును 40 అడుగులుగా మంగళగిరి కార్పొరేషన్ అధికారులు విస్తరించనున్నారు. 2006 మాస్టర్ ప్లాన్ ప్రకారం వైష్ణవి కళ్యాణ మండపం ఎదుట నుంచి మిద్దె సెంటర్ వరకు 40 అడుగులు అక్కడి నుంచి రాజీవ్ సెంటర్ వరకు 60 అడుగులు. ఇప్పటికే వస్త్ర వ్యాపారుల కోసం పాత బస్టాండ్ స్థలంలో నిర్మిస్తున్న చేనేత బజార్ పూర్తి కావొచ్చింది. దీంతో ఇక మంగళగిరి ప్రజల ట్రాఫిక్ కష్టాలకు తెరదించాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) సంకల్పించారు. బుధవారం ఉదయం తెనాలి రోడ్డు విస్తరణపై కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో చర్చించారు. దుకాణాలు కోల్పోయే వారికి టీడీఆర్ బాండ్లతో పాటు నష్టపరిహారం చెల్లించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. అతి త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు.

ఏఆర్‌టీ బాధితులకు సత్వరమే వైద్య సేవలు అందించాలి

జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రిలోని యాంటి రేట్రో వైరల్ చికిత్సా(ఏఆర్‌టీ) కేంద్రానికి బాధితులకు సత్వరమే వైద్య సేవలు అందించాలని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం ఏఆర్‌టి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కేంద్రంలో అస్తవ్యస్థంగా ఉన్న వివిధ వస్తువులను ఆయనే స్వయంగా తొలగించారు. దాదాపు రెండు గంటల పాటు డాక్టర్ కిరణ్ కుమార్‌తో పాటు వైద్య సిబ్బంది శ్రమ దానం చేసి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఏఆర్‌టి కేంద్రానికి ప్రతి రోజు 200 నుంచి 500 మంది బాధితులు వస్తున్నారన్నారు. సూపరింటెండెంట్ వెంట డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశ సజని ఉన్నారు.

విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పెదనందిపాడు : విద్యార్థులు దసరా సెలవుల్లో గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయ పుస్తక పఠనం వలన విషయ పరిజ్ఞానం పెరుగుతుందని ఎస్టీయూ గుంటూరు జిల్లా పూర్వ అధ్యక్షులు గేరా మోహనరావు అన్నారు. విద్యార్థులందరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, గ్రంథాలయ పుస్తక పఠనం వలన మేధస్సు పెరుగుతుందని, ప్రపంచ జ్ఞానం కలుగుతుందన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో ఈ నెల 14వ తేదీ నుంచి 24వ తేదీ వరకు దసరా సెలవుల్లో ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు గ్రంథాలయ నిర్వహకురాలు పి.సుభాషిని తెలియజేశారు. విద్యార్థులచే కథలు చెప్పించడం, కథలు వినడం, కథలు చదవడం, పుస్తక సమీక్ష, చిత్రలేఖనం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలగాని మంజుల, కె.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

కంచర్ల వెంకట సుబ్బయ్యకు అశృతాంజలి

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి, కొత్తపేట, రాధాకృష్ణ కళ్యాణమండపంలో వెంకటసుబ్బయ్య సంతాప కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు ఆయనకు ఘననివాళులర్పించి మాట్లాడుతూ గతంలో వెంకటసుబ్బయ్యతో ఉన్న అనుబంధం మరువలేనిదని, ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో సుబయ్య కుమారులు కంచర్ల వెంకటప్రసాద్‌రావు, వెంకటేశ్వరరావు, వేమూరి శేషగిరిరావు, మాదల కోటేశ్వరరావు, పాశం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోపూజ

విశాలాంధ్ర-మాచర్ల: శరన్నవరాత్రులను పురస్కరించుకొని పట్టణంలోని నెహ్రూ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైసీపీ సీనియర్ నాయకులు రామిశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు బుధవారం స్వామి వారికి కుంకుమార్చన, గోపూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు వెంకటేశ్వర శాస్త్రి, సాగి శ్రీని వాసరావులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నవరాత్రులలో భాగంగా 4వ రోజు గోపూజ, కుంకుమార్చన పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.

చిల్డ్రన్స్ పార్లమెంట్ లీడర్స్ పోలీస్‌స్టేషన్ విజిట్

విశాలాంధ్ర-మంగళగిరి : గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ సిస్టర్ లతా ఆధ్వర్యంలో మంగళగిరి టౌన్ శిబిరం రత్నాల చెరువులో ఉన్న చిల్డ్రన్స్ పార్లమెంట్ లీడర్స్‌ను టౌన్ పోలీస్ స్టేషన్‌కు ఎక్స్కర్షన్ విజిట్‌కు తీసుకురావడం జరిగింది. టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై వై.కోటేశ్వరరావు మాట్లాడుతూ బాలబాలికలు స్టేషన్ విసిట్ చేయటానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. బాలబాలికలు బాగా చదువుకోవాలి మంచి పోలీస్ ఆఫీసర్స్ అవ్వాలని అన్నారు. 18 సంవత్సరాల లోపు మగ పిల్లలు బైకులు నడపకూడదు, బైక్ నడిపితే వచ్చే నష్టాలు అనర్థాల గురించి వివరించారు. పిల్లలు బాగా చదువుకోవాలి పనులు చేయకూడదని స్టేషన్ సిబ్బంది ఎవరెవరు ఉంటారు ముందు ఎవరిని కలసి రిపోర్టు ఇవ్వాలని తెలియజేశారు. రైటర్ రాజు మాట్లాడుతూ మెన్ లాకప్, ఉమెన్ లాకప్ గురించి బాలలకు వివరించారు.

స్కేటింగ్‌లో పతకాలతో దూసుకుపోతున్న విజ్ఞాన్ పాఠశాల విద్యార్థి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు, ఎల్ఐసీ కాలనీలోని విజ్ఞాన్ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న చిన్నారి నెలటూరి సోఫియా స్కేటింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ పతకాలు సాధిస్తున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో జరిగిన స్కేటింగ్ పోటీల్లో పాల్గొని సోఫియా బంగారు పతకంతో పాటుగా, వెండి పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-గుంటూరు : ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్లకు పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్లతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పుప్పాల సత్యనారాయణ, జీవీ రాజులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్(ఏఐటీయూసీ) రాష్ట్ర పిలుపుమేరకు గుంటూరు జిల్లా, నగర ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఆటో యూనియన్ నగర కార్యదర్శి మంగాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన పుప్పాల సత్యనారాయణ, జీవీ రాజులు మాట్లాడుతూ డిగ్రీలు చదివి ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయంకృషితో డ్రైవర్లుగా జీవనం కొనసాగిస్తున్న ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ప్రభుత్వం భారీగా పెనాల్టీలు పెంచుతూ విడుదల చేసిన జీఓ 21, 31లను రద్దు చేయాలని కోరారు. వాహనదారుల మీద ఉన్న పాత పోలీస్ ఈ చలనాలు రద్దుచేసి డ్రైవర్లను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. భారీగా పెంచిన డీజిల్, పెట్రోలు, వంట గ్యాస్, నిత్యవసర వస్తువులు, కాయగూరలు, విద్యుత్ చార్జీలు ధరలు 30 శాతానికి తగ్గించి డ్రైవర్లకు జీవన ఉపాధి కల్పించాలన్నారు. పెంచిన థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రోడ్ టాక్స్, గ్రీన్ టాక్స్ టాటా మ్యాజిక్ ప్యాసింజర్ వ్యానులకు లేబర్ టాక్స్‌లను వెంటనే రద్దు చేయాలని, బ్యాంకుల ద్వారా 25 పైసలు వడ్డీ రేటుతో రుణాలు ఇప్పించాలని, పెట్రోల్, డీజిల్ ధరలు జీఎస్టీ పరిధిలోకి తెచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాట్, రోడ్డు సర్వీస్ సెస్ పన్నులు, టోల్ ప్లాజా ఫీజులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఆటో యూనియన్ అధ్యక్షులు కూరాకుల రాంప్రసాద్, బుల్ల బాబురావు, ఉదయ భాస్కర్, రోశయ్య, మహంకాళి లాల్ సైదులు, బుడే సైదులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **NARRA SUJATHA LAKSHMI KUMARI** (Old Name), W/o. Late Narra Venkateswararao, R/o. H.No.8-4-14, Near Police Quarters, Sattenapalli, Palnadu District - 522403, A.P., have changed my name to **NARRA SUJATHA LAKSHMI**. Here After my name is known as **NARRA SUJATHA LAKSHMI** presently residing at Flat No.30, 5th Floor, Venkatesh Estate Apartment, 1/2 Chandramouli Nagar, Guntur, Guntur District - 522007, A.P.

LOSS OF PASSPORT

I, **Dathala Deena Vasundhra Devi, W/o. Arthur Paul Christopher Beera,** R/o.Door No. 5-98-57/13, Becker Compound, Brodipet, Guntur, Guntur Dist., AP-522002. I lost my Original Passport No. **N5376597** issued at Visakhapatnam valid up to 17-12-2025, on dt:09-10-2023 while I was travelling from my home to Arundelpet by Auto. If any-body found it please inform me **Cell:9393580894**

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు సిటీ, నల్లపాడు, రామాలయం గుడి దగ్గర, డోర్ నెం:1-114రు కాపురస్తుడు దాంట్ల వెంకటేశ్వర రెడ్డి గారి కుమారుడు దాంట్ల రామకృష్ణా రెడ్డి గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునదేమనగా, నా క్లయింటు అమ్మగారు అయిన దాంట్ల అచ్చమ్మ గారి పేరుతో ది:07-08-1982న విక్రయ ద.నెం:2046/1982గా యస్.ఆర్.ఓ. తాడికొండ ద్వారా రిజిష్టరు పొంది ఆమె మరణానంతరం వారసత్వ రీత్యా నాక్లయింటుకు సంక్రమించిన తాడికొండ మండలం, దామరపల్లి గ్రామ సర్వే నెం:43లో యు.0-71 1/2 సెంట్లుకు చెందిన దస్తావేజు మరికొన్ని డాక్యుమెంట్లులను నా క్లయింటు ది: 05-10-2023న తాడికొండ యస్.ఆర్.ఓ.లో వ్యాల్యుయేషన్ కోరకు వెళ్ళి, రిజిష్ట్రారు వారి ఆఫీసు దగ్గర జిరాక్స్ తీయించుకొని వస్త్రాబండి కవరులో పెట్టి రిజిష్ట్రారు ఆఫీసుకు వెళ్ళి బయటకు వచ్చి చూసేసరికి సదరు ఒరిజినల్ దస్తావేజు గల కవరు కనిపించలేదు. ఆ చుట్టుపక్కల ఎంత వెతికిన దొరకలేదు. కావున సదరు ఒరిజినల్ దస్తావేజు గల కవరు ఎవరికైన దొరికిన యెడల నా క్లయింటుకు గాని, ఈ క్రింది అడ్రస్ నందు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు కాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపిన నా క్లయింటు తీసుకోను చట్టపరమైన సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయటమైనది.

ప్రత్తిపాటి ప్రభాకర రావు, అడ్వకేటు,
"ధన్వంతరి నిలయం" పట్టాభిపురం,
గుంటూరు సిటీ, సెల్: 9849084919

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, మంగళగిరి(మం), యర్రబాలెం(గ్రా) యందు గల శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానము నందు క్రింద తెలిపిన పనులకు గాను రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకు గాను టెండరు షెడ్యూల్సును ది.19-10-2023 నుండి ది.03-11-2023 సాయంత్రం గం॥4-00లు వరకు మా కార్యాలయము నందు పొందవచ్చును. టెండరు ధరకాస్తుతో పాటు టెండరు ధరావత్తు డి.డి.గాని నగదు చెల్లించి రసీదును గాని జతపరచవలెను. పూర్తి చేసిన టెండర్లు ది. 04-11-2023 ఉదయం 12-00లు వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం గం॥4-00లుకు సీల్డు టెండర్లును కార్యనిర్వహణాధికారి వారిచే తెరువబడును. పూర్తి వివరముల కొరకు దేవస్థానము కార్యాలయము పనిదినములలో సంప్రదించగలరు.

పని పేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూలు ఖరీదు	పని పూర్తయ్యే కాలము
గాల్వాలూమ్ రూఫింగ్ షెడ్ ఏర్పాటు కొరకు.	రూ. 5,00,00/-	రూ.1000/-	రూ.500/-	1 నెల

స్థలం: యర్రబాలెం
తేది: 18-10-2023.

ఇట్లు
కార్యనిర్వహణాధికారి

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

సింగర చెరువును సందర్శించిన ఎమ్మెల్యే బొల్లా

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ పట్టణ ప్రజలకు త్రాగునీరు సరఫరా చేసే సింగర చెరువును బుధవారం నాడు ఎమ్మెల్యే బొల్ల బ్రహ్మనాయుడు మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించారు. సాగర్ జలాలతో చెరువును నింపుతున్న నేపధ్యంలో మంచినీటి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగర్ జలాలతో చెరువును పూర్తిస్థాయిలో నింపినట్లు ఆయన తెలిపారు పట్టణ ప్రజలు త్రాగునీటికి ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. అలాగే ఫిల్టర్ బెడ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ చేయిస్తూ స్వచ్ఛమైన మంచినీటిని పట్టణ ప్రజలకు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు సంబంధిత శాఖ అధికారులతో సంప్రదిస్తూ సాగర్ జలాలను చెరువుకి రప్పిస్తున్నామన్నారు. ఇక తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం. ఆక్రమణలకు గురైన సింగర్ చెరువును విస్తీర్ణపరిచి చెరువు మరమ్మతు పనులు చేపట్టి ఎప్పటికప్పుడు నీటితో చెరువును నింపుతున్న కారణంగా ప్రజలకు త్రాగునీటి సమస్య తీరిందన్నారు. ఎమ్మెల్యేతో బాటు మున్సిపల్ కమిషనర్ డి ఈ వెంకయ్య, జడ్పిటిసి సభ్యులు స్వేనాం, డి.చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆకృతి షో రూమ్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మక్కెన

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక కారంపూడి రోడ్డులో ఆకృతి షో రూమ్‌ను మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు బుధవారం ప్రారంభించారు. వినుకొండ ఆర్.టీ.సి బస్టాండ్ సమీపంలో లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆకృతి బట్టల షో రూమ్ ప్రారంభోత్సవానికి వైయస్సార్సీపి నాయకులు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులతో కలిసి షాప్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్పోరేట్ స్థాయి షోరూమ్ వినుకొండ లో ఏర్పాటు చేయటం పై హర్షం వ్యక్తం చేశారు. మహిళలను దృష్టిలో ఉంచ్చుకొని వారి కొరకు ప్రత్యేకంగా ఇలాంటి షాప్‌లు రావటం శుభ సూచికం అన్నారు. అనంతరం షాప్ యాజమాన్యం కన్నెగండ్ల, పవన్ కుమార్. గ౹రై. శివ, రూపేష్ .బి. సురేష్ , యిమ్మడిశెట్టి. వెంకటేష్, రాజగోపాల్,లను అభినందజేస్తూ ఈ బట్టల షోరూం బాగా అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. యాజమాన్యం మాట్లాడుతూ మహిళలకు కావాల్సిన రెడీమేట్స్, డ్రస్ మెటీరియల్స్ అన్ని తమ షో రూమ్‌లో లభిస్తాయని, 175 రూపాయల నుండి 15 వేల వరకు, అంతకు మించి డ్రస్స్ ఉన్నాయన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా స్పెషల్ ఆఫర్స్ నడుస్తున్నాయని, చాలా వాటిపై డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే అన్నారు. మక్కెనతో పాటు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం బాలిరెడ్డి, గన్నెగండ్ల ఆనంతరామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నూర్ బాషా సంఘీయుల సింహగర్జనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వినుకొండ : నూర్ బాషా సంఘీయుల సింహ గర్జనను విజయవంతం చేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లాల అధ్యక్షులు కే. మహమ్మద్ ఖాజావలి పిలుపునిచ్చారు. బుదవారం ప్రముఖ న్యాయవాది షేక్ సిద్దయ్య కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా నూర్ బాషా ,దూదేకుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈనెల 29 న గుంటూరు పట్టణంలోని పొన్నూరు రోడ్ లో ఉన్నటువంటి ఆంధ్ర ముస్లిం కాలేజీలో నూర్ బాష సింహ గర్జన జరగనుందని ఈ కార్యక్రమానికి వేలాదిగా నూర్ బాషా సంఘీయులు హాజరవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం వినుకొండ నియోజకవర్గం నూర్ బాషా సంఘీయుల గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షుడు డిపి. మస్తాన్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి షేక్ నాగూర్, జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ సిద్దయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మస్తాన్, ట్రెజరర్ ఈశ్వరయ్య, వినుకొండ మండల అధ్యక్షులు సాయిబాబు, మరియు ఫరీద్ ,డి. వన్నూర్, అల్లా బక్షు, మొద్దు ఖాసిం, చింతలచెరువు సైదులు, కొత్తకోట వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కు పత్రాల పంపిణీ

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బుధవారం నూజెండ్ల మండలం ములకలూరు గ్రామం "వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష కార్యక్రమంలో భాగంగా అర్హులైన రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా రైతులకు అందజేయటం జరిగింది..

సామాజిక స్పృహను కల్పించిన ఏఎన్‌యూ ప్రొఫెసర్ శృతి కీర్తి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ దేవరపల్లి కొండలరావు (డీకే రావ్) ఏఎన్‌యూ మహనీయుల వేదిక, హిందూ ముస్లిం క్రైస్తవుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏఎన్‌యూ హానరరీ ప్రొఫెసర్ శృతకీర్తిని బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీకే రావ్ మాట్లాడుతూ ఏఎన్‌యూ విద్యార్థులకు చండలిక నృత్య రూపం ద్వార సామాజిక స్పృహను కల్పించిన శృతి కీర్తి జాతీయ, అంతర్జాతీయ తానా సభల్లో సామాజిక స్పృహలపై గొప్ప నృత్య రూపకాన్ని అందించిన మహోన్నత మహిళా అని ప్రశంసించారు. నిరంతరం తన నృత్యంతో సామాజిక చైతన్యాన్ని, స్ఫూర్తిని కలుగ జేస్తుందని అన్నారు. మేటి కళాకారులు నేటి సమాజానికి అవసరమని వెల్లడించారు. చక్కటి నృత్య రూపకాలను సమాజ అభ్యున్నతి కోసం రూపొందించాలని శృతకీర్తికి సూచించారు.

కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-రెంటచింతల: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు మండలంలోని అన్ని అమ్మవారి ఆలయాల్లో వైభవంగా కొనసాగుతున్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన బుధవారం జగన్మాత వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చింది. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు ధనలక్ష్మి అలంకారంలో, దుర్గ గుడిలో కనకదుర్గ అమ్మవారు, సత్రశాల ఆలయంలో భ్రమరాంబికా దేవి సంతాన లక్ష్మి అలంకరణల్లో భక్తుల పూజలందుకున్నారు.

'విశాలాంధ్ర' పుస్తక ప్రదర్శనశాలను ప్రతిఒక్కరూ సందర్శించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : విశాలాంధ్ర బుక్ హౌస్ ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనశాలను ప్రతిఒక్కరూ సందర్శించి తమకు అవసరమైన పుస్తకాలను వీక్షించి కొనుగోలు చేసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ అన్నారు. పట్టణంలోని మోర్ సెంటర్‌లో విశాలాంధ్ర బుక్ హౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనశాలను బుధవారం కలెక్టర్ శివశంకర్ ప్రారంభించారు. అరసం రాష్ట్ర నాయకులు కొమ్మాలపాటి శరత్ చంద్ర జ్యోతి ప్రజ్వలన చేశారు. కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ పుస్తక ప్రియులకు సాహితీ అభిమానులకు విశాలాంధ్ర బుక్ హౌస్ వారు 10 శాతం రాయితీతో పుస్తక ప్రదర్శనలో పుస్తకాలను అందించడం అభినందనీయమన్నారు. కథలు, నవలలు, పాటలు, బాల సాహిత్యం, జీవిత చరిత్రలు, కవితలు, విజ్ఞాన శాస్త్రం, ఆరోగ్యం, వైద్యం, పాపులర్ సైన్సు, మనోవికాసం, సెల్ఫ్ ఇంప్రూవ్మెంట్, భాషా సాహిత్యం, విమర్శ, సిద్ధాంత గ్రంథాలు, చరిత్ర తత్వశాస్త్రం, నిఘంటువులు, స్పీకింగ్ కోర్సులు, జనరల్ నాలెడ్జి, విజ్ఞాన సర్వసాలు, సినిమా సాహిత్యం, ఆర్థిక, రాజకీయ సామాజిక శాస్త్రాలకు సంబంధించిన అనేక మంచి పుస్తకాలతోపాటు ప్రముఖ రచయితలు శ్రీశ్రీ, గుర్రం జాషువా, ఆరుద్ర, కృష్ణశాస్త్రి, బాపు, రమణ వంటి ఎందరో రచయితలు రచించిన అనేక రకాల పుస్తకాలు బాల సాహిత్యం నుంచి భారతం వరకు ఫిక్షన్ నుంచి ఫిలాసఫీ వరకు అన్ని వర్గాల వారికి కావలసిన పుస్తకాలు పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయని అన్నారు. ఈ పుస్తక ప్రారంభోత్సవం కార్యక్రమంలో విశాలాంధ్ర మాజీ జనరల్ మేనేజర్ వై.చెంచయ్య, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ ఎం.మల్లికార్జునరావు, న్యాయవాది సీజే ప్రతాప్, డాక్టర్ సిహెచ్ గౌతమి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, పట్టణ ప్రముఖులు పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి, జనసేన పట్టణ అధ్యక్షులు జీవీఎస్ ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు బి.విశ్వేశ్వరరావు, వై.నాగేశ్వర్ రెడ్డి, విశ్రాంతి డీఎస్పీ ఎర్రంశెట్టి నాగేశ్వరావు, విశ్రాంతి ఉపాధ్యాయులు నెల్లూరు రామారావు, బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు కోయా రామారావు, చావా వెంకటేశ్వరరావు, కొండలు మాస్టర్, మురళీ మాస్టర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాకాని సుధాకరరావు, ముస్తఫ్ మాస్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఎం భాష, ఏఐటీయూసీ నాయకులు జె.హెల్డా, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, ఎస్కే చిన్న జాను సైదా, బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, సిహెచ్ జక్రం, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఎన్.ఆనంద్, విశాలాంధ్ర బుక్ స్టాల్ స్టాఫ్ ఆర్.పీటర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నమ్మాయి రాజీనామా ఉపసంహరణ

విశాలాంధ్ర-రొంపిచర్ల : వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల చిన్నమ్మాయి తన రాజీనామాను ఉపసంహరించుకొన్నట్లుగా ప్రకటించారు. ఈ మేరకు స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో తన భర్త రామకృష్ణతో కలిసి ఆమె ప్రసంగించారు. వారు మాట్లాడుతూ నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై ఉన్న గౌరవంతో రాజీనామాను ఉపసంహరించు కుంటున్నా మని అన్నారు. యార్డు చైర్మన్‌గా కొనసాగుతున్నామని అన్నారు. గత నెల 22న సంతగుడిపాడు గ్రామంలో వినాయకుని నిమజ్జనం సందర్భంగా జరిగిన గొడవల్లో టీడీపీ నాయకులు మంజుల ఆంజనేయులు, అతని భార్య మాజీ సర్పంచ్ అంజనీకుమారి, కుమార్తె సౌజన్యలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులుపెడుతున్నట్లుగా వారు ఆరోపిస్తున్నారని అన్నారు. వారి ఆరోపణలలో వాస్తవం లేదని అన్నారు. వారిని వైసీపీలోకి బలవంతంగా రమ్మని ఒత్తిడి చేస్తున్నారని పేర్కొనటం భావ్యం కాదని అన్నారు. బలవంతంగా ఎవరిని పార్టీలోకి రమ్మనే దుస్థితి వైసీపీకి లేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల ప్రజలు ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నారని అన్నారు. అదే విధంగా శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై వారు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. శాసనసభ్యులు శ్రీనివాసరెడ్డిపై చేసిన ఆరోపణ లను వెనక్కు తీసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తోట గోపయ్య వర్ధంతి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నగరంలోని ద్వారకా నగర్ నాలుగో వార్డ్‌లోని ప్రజానాట్యమండలి కళాకారుడు, కార్మిక నాయకుడు, సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ తోట గోపయ్య 12వ వర్ధంతి సభను కామ్రేడ్ తోట గోపయ్య చౌక్ వద్ద పార్టీ పతాకాన్ని యార్లగడ్డ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కామ్రేడ్ తోట గోపయ్య వర్ధంతి సభను నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, దొడ్డి ఈశ్వరరావులు మాట్లాడుతూ కామ్రేడ్ తోట గోపయ్య పెద్ద కళాకారుడు, కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ, కార్మిక నాయకుడు నాలుగో వార్డులో అభివృద్ధిలో ఎంతో తోడ్పాటు అందించే వారని అన్నారు. ఎవరికి ఇబ్బంది వచ్చినా అందరితో చర్చించి సమస్యలు పరిష్కరించడంలో ముందుండే వారని కొనియాడారు. ఈ వర్ధంతి సభలో ఉయ్యాల సత్యనారాయణ, దేవర వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు, బాపనపల్లి శంకర్రావు, బేబీ, మరియదాసు, హనుమయ్యా, దొడ్డి శీను, చిన్ని అంజయ్య, తోట శివనాగేశ్వరరావు, తోట శివశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

రోగ నిర్ధారణతో ఆకస్మిక మరణాల నివారణ

- మంత్రి అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : వయస్సుతో సంబంధం లేకుండా ఇటీవల గుండెపోటు, మెదడు జబ్బు లతో ఆకస్మికంగా చాలా మంది మృతి చెందుతున్నారని.. జగనన్న వైద్య ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముందస్తు రోగ నిర్ధారణ శిబిరాలు ఇలాంటి ఆకస్మిక మరణాలను నివారిస్తాయని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం భృగుబండ, పట్టణంలో 8 సచివాలయాల్లో వేరువేరు సమయాల్లో జరిగిన వైద్య శిబిరాల్లో ఆయన ముఖ్యఅతిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, క్రియాశీలక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాల్గొవరోజు దసర నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక ఆర్.అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా నవరాత్రి ఉత్సవాలు నాల్గవ రోజు విజయవంతంగా కొనసాగాయి. బుధవారం అమ్మవారు శ్రీ పుష్పశయ్య అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి తెచ్చిన ఎన్నో రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించటంతో పాటు దేవాలయం మొత్తం పుష్పాలతో అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని కమిటీ సభ్యులు టీవీఎల్వీ వీరాంజనేయులు, నేరెళ్ల వెంకట హరి ప్రసాదరావులు పేర్కొన్నారు.

వేగవంతంగా భూముల రీ సర్వే

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలో నెలకొన్న భూ సమస్యలన్నింటినీ పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగుతున్న భూ రీసర్వేను సకాలంలో పూర్తి చేయాలన్న లక్ష్యంతో మండల రెవెన్యూ యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇప్పటికే మండలంలోని పశర్లపాడు గ్రామంలో భూ రీ సర్వే ప్రక్రియ పూర్తికాగా, బుధవారం నాడు రెంటాల గ్రామంలో అధికారులు రీ సర్వే చేపట్టారు. ఏపీ ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీ సహాయంతో రీ సర్వే విధానానికి శ్రీకారం చుట్టింది. భూములు రీ సర్వే, రికార్డుల ప్రక్షాళన ప్రక్రియ పట్ల సర్వే ఆఫ్ ఇండియా సంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో గ్రామస్థాయిలో ఖచ్చితత్వం పాటించేందుకు అనుగుణంగా మ్యాపులు రూపొందించారు. రీ సర్వే మొదలుపెట్టినప్పటి నుంచి ఆయా పంచాయతీల్లో రైతులకు ముందుగానే తెలియజేసి నోటీసులు ఇచ్చి రీసర్వే చేపడుతుండటంతో రీసర్వే పారదర్శకతతో ఉండేలా రెవెన్యూ సిబ్బంది వ్యవహరిస్తున్నారు. ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే వాటిని నివృత్తి చేసేందుకై డివిజన్ జిల్లా స్థాయిలో మోనిటరింగ్ సెల్ ఏర్పాటు చేశారు. సర్వేలో నమోదు చేసిన కమతాలకు సరిహద్దు రాళ్ళు వేసే పని ప్రగతిలో ఉందని అధికారులు తెలిపారు. ప్రతి భూ కమతాన్ని అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా మార్కింగ్ చేసి ప్రతి భూమికి విశిష్ట నెంబర్ కేటాయిస్తున్నారు. సదురు భూమి వివరాలు తెలిసేలా ఓ క్యూర్ కోడ్ రూపొందిస్తున్నారు. ఫిజికల్ కానే కాకుండా డీజిటల్‌గా ఈ రికార్డులన్నీ నమోదు చేస్తుండడంతో టాంపరింగ్ చేసే అవకాశం ఉండదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఓ సర్వేయర్, ఇద్దరు వీఆర్వోలతో మూడు టీంల బృందం రోజుకు 70 ఎకరాలు చొప్పున రీ సర్వే చేపడుతున్నారు. రెంటాల గ్రామంలో 3920.66 ఎకరాల్లో రీసర్వే ప్రక్రియ చేపడుతున్నట్లు సర్వేయర్ రాజమోహన్ తెలిపారు. బుధవారం రెంటాల గ్రామంలో చేపట్టిన రీ సర్వే ప్రక్రియ తీరును మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి, పేరం పెద సీతారెడ్డి, పిన్నెబోయిన శ్రీనివాసరావు, గాలి లక్ష్మారెడ్డి, చిన్నపురెడ్డి మల్లారెడ్డి, పాతపాటి పిచ్చి రెడ్డి, నవులూరి రాఘవ రెడ్డి రీ సర్వే బృందంతో కలిసి పర్యవేక్షించారు.

తండా నీటి సమస్యను పరిష్కరించండి: సీపీఐ

విశాలాంధ్ర-బొల్లాపల్లి : మండలంలోని రావులాపురం పంచాయతీ బోడెపాలెం తండా గ్రామంలో భూగర్భ జలాలు ఎండిపోయి గత వారం, పది రోజులుగా గ్రామ ప్రజలు గుక్కెడు నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. తమ గోడు చెప్పుకోవడానికి ఒక్క ప్రజాప్రతినిధి గాని, ఒక్క అధికారి గాని తమ గ్రామం రాలేదని తండా ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న సీపీఐ వినుకొండ నియోజకవర్గ సమితి బోడిపాలెం తండాకు వెళ్ళారు. సీపీఐ నాయకులకు తండా ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో గుక్కెడు నీళ్ల కోసం పడి కాపులు కాయాల్సిన పరిస్థితులు కనబడుతున్నాయన్నారు. బోడిపాలెం తండాకు కనీసం రహదారి కూడా లేదన్నారు. ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి బోడిపాలెం తండాలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కరించకపోతే తండా ప్రజలతో బొల్లాపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని బూదాల శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు

ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-మంగళగిరి : శిధిలావస్థకు చేరిన మంగళగిరి ప్రభుత్వ వైద్యశాల స్థానంలో రూ.12 కోట్ల వ్యయంతో నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి సోమవారం వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణ బాబుకు అందజేస్తామని ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. వైద్యశాలలో నూతన ఎక్స్‌రే పరికరం కొనుగోలుకు అంచనాలు తయారు చేసి ప్రభుత్వం నుంచి ఆమోదం తీసుకొస్తామని ఎమ్మెల్యే స్పష్టంచేశారు. అంతర్గత రహదారులను సందర్శించి ఆసుపత్రి అభివృద్ధిపై వైద్యులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు హయాంలో 1986లో నిర్మించిన ప్రభుత్వ వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరిందని, దీనిని కూల్చివేసి నూతన భవన నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నూతన ఎక్స్-రే యంత్రం కొనుగోలుకు రూ.30 నుంచి 40 లక్షలు అవసరమని పేర్కొన్నారు. నూతన ఎక్స్‌రే మిషన్ వల్ల ఎక్కువైనా టెస్ట్ చేసే సదుపాయం ఉంటుందని అన్నారు. ఇందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొస్తామని చెప్పారు. డీఎంఈ పరిధిలో ఉన్న ఈ వైద్యశాలలో మార్చురీ బాక్స్ లేదని, అంతర్గత రహదారులు లేవని, లైట్లు లేవని, చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ స్పందన లేదని డాక్టర్ గీతా పద్మజ ఎమ్మెల్యేకు వివరించారు. మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని ఏపీఎంఎస్ఐడీసీ అధికారులు గతంలో సందర్శించి ఈ భవనం శిథిలావస్థకు చేరిందని పనికిరాదని చెప్పారని ఆసుపత్రి వైద్యురాలు గీతా పద్మజ అన్నారు. వర్షాకాలం సమయంలో ఎక్కడ పెచ్చులూడి పడుతుందోనని భయంగా ఉంటుందని తెలిపారు. మార్చురీ బాక్స్ కోసం రూ.50 వేలు ఇవ్వటంతో పాటు అంతర్గత రోడ్లు, లైట్లు ఏర్పాటుకు అడిగిన వెంటనే స్పందించి హామీ ఇచ్చినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు గంజి చిరంజీవి, డాక్టర్ స్నేహ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరి ఆరోగ్యంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర-నరసరావుపేట : మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామంలో సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుధవారం వైసీపీ నాయకులు, వైద్య సిబ్బంది కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందననే ఉద్దేశంతోనే సీఎం జగనన్న ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని అన్నారు. కేవలం మొక్కుబడిగా కాకుండా ఎవరైతే దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారో వారు సంపూర్ణ ఆరోగ్యవంతులయ్యే వరకూ వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా సీఎం జగనన్న ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో రక్తపోటు, మధుమేహంతో పాటు ఇంటి వద్దే ఉచితంగా ఏడు రకాల వైద్య పరీక్షలను వైద్య సిబ్బంది చేస్తారని చందన తెలిపారు. ఏ ఒక్కరూ అనారోగ్యంతో ఉండకూడదనే లక్ష్యంతో సీఎం జగన్ అన్ని విధాలైన చర్యలు తీసుకుంటున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపీపీ, వైస్-ఎంపీపీ, మండల కన్వీనర్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

విశాలాంధ్ర-శావల్యాపురం : దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రం శావల్యాపురం గ్రామ ప్రధాన సెంటర్‌లోని కనకదుర్గమ్మ దేవాలయంలో అమ్మవారిని మహాలక్ష్మి అవతారంలో బుధవారం ప్రత్యేక అలంకరణ చేసి భక్తులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ పూజారి రావిపాటి భరత్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు పాల్గొని అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రెడ్డి జ్వాలా నరసింహారావు, చైర్మన్ సనిశెట్టి సాంబశివరావు ఆధ్వర్యంలో దేవాలయంలో మహిళలకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి బహుమతులను అందజేశారు.

విజయవంతమైన అమృత కలశ యాత్ర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు చిరస్మరణీయం అని గుంటూరు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ మణిపాల్ రెడ్డి అన్నారు. గుంటూరు గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజీ నందు భారత ప్రభుత్వం క్రీడా, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్ర గుంటూరు ఆధ్వర్యములో బుధవారం మేరీ మాటి మేరే దేశ్‌లో భాగంగా మండల స్థాయి మిట్టికో నమన్ వీరంకో వందన్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా దాదాపు 6000 గ్రామాల నుండి ఇంటింటికి వెళ్లి బియ్యం, మట్టిని సేకరించి, ఢిల్లీలో ఉన్న కర్తవ్యపత్‌లో నిర్వహించబోయే జాతీయస్థాయి కార్యక్రమంలో దాదాపుగా 75 వేల మంది సమక్షంలో అక్టోబర్ నెల చివరి వారంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద సేకరించిన మట్టిని, బియ్యమును అక్కడ సమర్పించడం జరగతుందని మణిపాల్ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.విఆర్ జోత్స్నాకుమారి మండల స్థాయిలో ఈ కార్యక్రమములో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ సందర్భముగా ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి, గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాము ఆఫీసర్ ఎం సంతోష్ కుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారికి సారె సమర్పణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జనసేన పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సారే సమర్పిస్తున్న సందర్భంలో ఆయన పిలుపుమేరకు స్థానిక 11వ వార్డు జనసేన వీర మహిళా నాయకురాలు, ఏకే ఫౌండేషన్ చైర్మన్ ఏసికె ఆషా జనసేన వీర మహిళలతో కలిసి అమ్మవారికి సారెను తీసుకువెళ్లారు. ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో జనసేన పార్టీ అధికారం చేపట్టాలని కోరుకున్నట్లు తెలిపారు. వైసీపీ పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు. ఫౌండేషన్ వైస్ చైర్మన్ నాగేంద్ర సింగ్, కమిటీ సభ్యులు నాగరాజు, కరిముల్లా, ఆరిస్, నారాయణ, స్రవంతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ నాగూర్ బాషాకు 'గ్లోబల్ హెల్త్‌కేర్ ఎక్సలెన్స్' అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సామాజిక సేవా దృక్పథ్యంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలను అత్యాధునిక పద్ధతిలో డాక్టర్ నాగూర్ బాషా విజయవంతంగా నిర్వహించారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. ఇటీవల ఢిల్లీలో ప్రముఖ క్రికెట్ సునీల్ గవాస్కర్ చేతుల మీదుగా గ్లోబల్ హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న సందర్భంగా డాక్టర్ నాగూర్ బాషాను బుధవారం జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు తీసుకు వచ్చారని ఆయన కొనియాడారు. సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్ కుమార్ ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-తాడికొండ : మండల పరిధిలోని లాం గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. గుండె, చర్మ, బీపీ, షుగర్, కీళ్లు, కండరాలు, చర్మ మొదలైన వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని చూడాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుధాకర్, తహశీల్దార్ ఫణీంద్ర, ఈఓఆర్డీ వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు రాయపూడి రంగారావు, రాజు, మీర్జావలి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పండ్ల అలంకరణలతో అడిగొప్పల శ్రీలక్ష్మి

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని నిదానంపాడులో వేంచేసియున్న మహాశక్తి పీఠం అడిగొప్పుల శ్రీలక్ష్మి అమ్మవారు 4వ రోజు బుధవారం పండ్ల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారిని పలు రకాల పండ్లతో అలంకరించారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహాబాబు నాలుగవ రోజు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

విచారణ జరిపి ఓటర్ల జాబితా నమోదు

- కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ఓటర్లు జాబితా ప్రచురణనకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో ఓటర్లు జాబితా ప్రచురణకు రాజకీయ పార్టీల ప్రతి నిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్లుగా నమోదు చేసుకున్న అర్జీలు విచారణ జరిపి ఓటర్లు జాబితా నమోదు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ నెల 27న ఓటర్లు జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ జరుగుతుందన్నారు.జిల్లాలో ఇ.వి.ఎం గోడౌన్ మొదటి స్థాయి తనిఖీ జరుగు తుందన్నారు.రాజకీయ పార్టీల ప్రతి నిధులు పరిశీలించకోవచ్చునన్నారు.ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎస్పీ కె.కోటేశ్వరరావు ,బీజేపీ కె.రామకృష్ణ ,సీపీఎం ఎం.కోటేశ్వరరావు, కాంగ్రెస్ డి.రవి, టీడీపీ బి.అఖిల్, వైసీపీ మాల్యాద్రి పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి నుంచి టీడీపీని బలోపేతం చేయాలి

- వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : క్షేత్రస్థాయి నుంచి టీడీపీని బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని నియోజకవర్గ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పాండురంగాపురంలోని గోల్డెన్ శాండ్స్‌లో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం అక్రమంగా కేసు పెట్టి అరెస్ట్ చేయడం దారుణమైన విషయమని ఖండిస్తూ సమావేశంలో తీర్మానం చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను చేస్తూ ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకుడు టీ.వీరాస్వామి, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయ ప్రకాష్ నారాయణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు పాల్గొన్నారు.

యనమదలలో సహస్ర కలశాభిషేకం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని యనమదల గ్రామంలో ఆలయ ప్రధాన అర్చకులు దివి మురళి కృష్ణాచార్యులు ఆధ్వర్యంలో సహస్ర కలశాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త నిమ్మ రాజు శేషకుమార్ తెలిపారు. గ్రామంలోని శ్రీ సీతారామ దేవస్థానం వారు గ్రామ సుభిక్షం కొరకు ఉదయం 7:30కి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం నుండి బయలుదేరి గ్రామంలో హరి సంకీర్తన చేస్తూ సహస్ర కలశాలతో భక్తులు ఊరేగింపుగా శోభాయాత్ర చేస్తూ తొమ్మిది గంటలకు శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంకు చేరుకొంటారన్నారు.గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ముఖ్యఅతిథిగా శ్రీమాన్ పొడుగు వెంకట సత్యనారాయణ ప్రసాద్ ఆచార్యులు పాల్గొంటారని తెలిపారు.

మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర - యద్దనపూడి : నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు నాలుగవ రోజు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని పూనూరు గ్రామంలో శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఆలయ నిర్వహణకుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని నగదుతో ప్రత్యేకంగా అలంకరించారు.ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.కార్యక్రమంలో ఆలయ నిర్వహణ వంకాయలపాటి సుబ్బారావు,సాంబయ్య,శంకర్,శివయ్య, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

కులగణన జరిగితేనే సామాజిక న్యాయం

విశాలాంధ్ర - బాపట్ల : కులగణన జరిగితేనే సామాజిక న్యాయం జరుగుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కించడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గ పర్యటనలో భాగంగా బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని పోలీసు స్టేషన్ సమీపంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, జిల్లా అధ్యక్షుడు జువ్వా శివరాం ప్రసాద్ నాయకత్వంలో పని చేస్తున్నామన్నారు. బీసీలను ఓటుబ్యాంకుగా చూడటమే కాకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.రాష్ట్రంలో బీసీ కులగణన నవంబరు 15వ తేదీ నుంచి ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో బీసీలకు మూడు అసెంబ్లీ స్థానాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. గ్రామ స్థాయి వరకు తమ సంఘ కమిటీ లను బలోపేతం చేస్తున్నామన్నారు. ఆసక్తి గల వారి కమిటీల్లో చేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ జిల్లా నాయకులు వేల్పూల శ్రీనివాసులు, యువజన నేతలు తెల్లమేకల యశ్వంత్, అయ్యప్ప, ఏడుకొండలు, సీహెచ్ రమేష్ పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ రంజిత్‌బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో బుధవారం జిల్లా పరిశ్రమలు ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సింగిల్ డెస్క్ పోర్టల్ కింద అనుమతులు ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో పెండింగ్‌లో ఉన్న ప్రధాన దరఖాస్తులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే లక్ష్యాలను ఏలా చేరుకుంటారని కలెక్టర్ ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న రెండు ఫ్యాక్టరీలు ఈ నెల 16వ తేదీన క్లియర్ చేసినట్లు పరిశ్రమల అధికారి కలెక్టర్‌కు వివరించారు. చీరాల శ్రీ శంకర్ మెడికల్ అండ్ హెల్త్ కేర్ ఆర్గనైజేషన్, అద్దంకిలోని బాలాజీ ఫ్యాబ్రికేషన్ క్లస్టర్, బాపట్ల మెసర్స్ బావపురి రైస్ క్లస్టర్ ఫౌండేషన్ ఎంఎస్ఎంఈ సీడీపీ క్లస్టర్లను కలెక్టర్ సమీక్షించారు. బాపట్ల ఇండస్ట్రియల్ పార్కుకు సంబంధించి జడ్పీ ఏపీఐఐసీ, డీఐఓ డీఐసీ, మున్సిపల్ కమిషనర్లను పార్కు లేఅవుట్‌తో పాటు నిర్మాణానికి అంచనా వేయాలన్నారు. చీరాల ఆటోనగర్ పార్క్ సంబంధించి కలెక్టర్ ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సహం అందించి రుణాలు ఇవ్వాలన్నారు. నాగరాజుపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు ఇంకొల్లు ఆటోనగర్‌కు సంబంధించి జడ్పీ ఏపీఐఐసీ కమిటీ పలు సూచనలు చేశారు. ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు 3 నుంచి 5 ఎకరాలు, ఎంఎస్ఎంఈ పార్కులకు కనీసం 25 ఎకరాల స్థలాన్ని గుర్తించేలా ఆర్డీవోలకు ఆదేశాలు జారీ చేశారు. 529 దరఖాస్తులలో కేవలం 140 దరఖాస్తులను మాత్రమే బ్యాంకు ఆమోదించటపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామల్లో అవగాహన శిబిరాలు నిర్వహించి అవసరమైన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రాజెక్టు వివరాలను అందుబాటులో ఉంచాలని ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి సూచించారు. ఈ కార్యక్రమంలో పాప్సియా ప్రతినిధి భక్తవత్సలం, ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షలో మెరుగైన వైద్య సేవలు : ఎంపీ మోపిదేవి

విశాలాంధ్ర - రేపల్లె : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎంపీ మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. పట్టణంలోని ఆంధ్రరత్న మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సురక్షా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.తొలుత ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించారు.అక్కడ ప్రజలకు అందుతున్న సౌకర్యాలు, వైద్య సేవలను తెలుసుకున్నారు.అనంతరం సాధారణ వ్యక్తిలా ప్రజలకు ఆదర్శంగా ఉండాలనే సంకల్పంతో కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కొరకు వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరికి

సంపూర్ణ ఆరోగ్యము అందించాలన్నదే జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ఉద్దేశ్యం అని వివరించారు. ఏ ఒక్కరు అనారోగ్యంచే భాదపడకూడదనే మంచి మనస్సుతో వైద్యులు ప్రజల వద్దకే వచ్చి వైద్య పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడే వారిని గుర్తించి ఆరోగ్యశ్రీ క్రింద వైద్య సదుపాయాలు అందించటం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య సురక్షా సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ వెంకటేశులు
- అభినందించిన ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : గత నెల 5వ తేదీన కర్లపాలెం మండలంలో జరిగిన మహిళ హత్య కేసును కర్లపాలెం ఎస్సై శివయ్య ఎట్టకేలకు ఛేదించారు. బాపట్ల డీఎస్పీ వెంకటేశులు బుధవారం వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పెదగొల్లపాలెం పంచాయితీ గాంధీనగర్‌కు చెందిన పందరబోయిన లక్ష్మి యారం యారంవారిపాలెం గ్రామానికి చెందిన బాబురావుకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు. బాబురావు ఇతర ప్రదేశాలకు పనుల కోసం ముఠాగా తీసుకువెళతుంటాడన్నారు. ఈ నేపధ్యంలో లక్ష్మికి ఇటీవల ఏడుకొండలు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడిందన్నారు. దీంతో బాబురావు లక్ష్మిపై కోపం పెంచుకుని గత నెల 4వ తేదీన పేరలి తిమ్మరాజు ఛానల్ వద్దకు తీసుకుని వెళ్లి చేతులతో కొట్టి, కాలువలో పడవేసి, బలవంతంగా లక్ష్మి జుట్టు పట్టుకుని తలను నీళ్ళల్లో ముంచి చంపివేసి అదే కాలువలో పడవేసి వెళ్ళిపోయినట్లు అంగీకరించాడు. మహిళ మృతి విషయంపై సోషల్ మీడియాలో అదే రోజు నుంచి వైరల్ చేస్తున్నా ఎటువంటి సమాచారం రాలేదన్నారు. కర్లపాలెం ఎస్సై శివయ్య రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని హత్యకు పాల్పడింది బాబురావుగా గుర్తించామన్నారు. రూరల్ సీఐ వేణుగోపాల రెడ్డి ముద్దాయి యారం బాబు రా టవును అరెస్టు చేసి రిమాండ్‌కు కోర్టుకు పంపారు.

- ఎటువంటి ఆధారం లేని కేసు ఛేదన

మహిళ హత్య జరిగిన ప్రదేశంలో ఎటువంటి ఆధారం లేకపోయిన కర్లపాలెం ఎస్సై శివయ్య ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాల మేరకు డీఎస్పీ వెంకటేశులు సూచనలతో సీఐ వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో అత్యంత చాకచక్యంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని కేసును ఛేదించారు. దీంతో ఎస్పీ వకుల్‌జిందాల్ ఎస్సై శివయ్యను, రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

విజయదశమి నుంచి మన పల్లెకు మన ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమంలో భాగంగా పర్చూరు ప్రగతి ప్రతిజ్ఞ ప్రజారక్షణ యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు.ఈనెల 23న సోమవారం మార్టూరు మండల పరిధిలోని రాజుగారిపాలెం నుంచి పాదయాత్ర ప్రారంభించనున్నారు నియోజకవర్గ వ్యాప్తంగా 95 గ్రామ పంచాయతీలలో ఏలూరి పర్యటించనున్నారు. గత నాలుగున్నర ఏళ్లుగా వైసీపీ ప్రభుత్వ అసమర్ధ అరాచక విధ్వంసపాలనపై ప్రజలను చైతన్యం చేయనున్నారు.గ్రామాలలో టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ గ్రామాలలో సమస్యలు తెలుసుకుంటూ రాబోయే రోజుల్లో ఆ సమస్యల పరిష్కారానికి ప్రజలకు హామీ ఇవ్వనున్నారు. నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే గుంటూరు ఛానల్ పొడిగింపు పనులను రద్దు చేసి పేదల ఆరోగ్యానికి ధీమాగా ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్‌ను సైతం రద్దుచేసి పేదల ఆర్థిక ఇబ్బందులు గురిచేస్తూ ప్రాణాలను బలిగొందన్నారు. సహజ వనరులను కొల్లగొడుతూ ఇసుక మైనింగ్ దోపిడికి పాల్పడుతున్న తీరును ఎండగట్టనున్నారు. నియోజకవర్గంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన నిర్మాణాలు సైతం ప్రారంభానికి నోచుకోకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయని వివరించనున్నట్లు తెలిపారు.

- రాజుగారిపాలెం నుంచి యాత్ర

ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో నియోజకవర్గంలో చేపట్టనున్న యాత్రకు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేయనున్నారు. నియోజకవర్గంలోని తొలి విడతగా ఆరు మండలాల్లోని ఆరు గ్రామాల్లో పర్యటించనున్నారు. విజయదశమి పండుగ రోజు మార్టూరు మండల పరిధిలోని రాజుగారిపాలెం గ్రామం నుంచి శ్రీకారం చుట్టనున్నారు. పండుగ రోజు తమ గ్రామానికి వస్తున్న తమ ఆత్మీయ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికేందుకు ఊరు వాడ కదలిరానున్నారు. గ్రామం మొత్తం సుందరంగా తోరణాలతో అలంకరించనున్నారు. ఈ సందర్భంగా మన పల్లెకు మన ఏలూరి లోగోను ఆవిష్కరించి అనంతరం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించనున్నిరు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అన్నదాతల శ్రేయస్సు కోసం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన చెక్ డాంలను పరిశీలించేందుకు ఏర్పాట్లు చేశారు. అక్కడ నుంచి పాదయాత్రగా మెయిన్ రోడ్డు మీదుగా జంగాల కాలనీ ఎస్టీ కాలనీ ఎస్సీ కాలనీలో పర్యటిస్తారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపారు.

జగనన్న సురక్షతో పేదల ఆరోగ్యానికి భరోసా

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : జగనన్న సురక్ష పథకంతో పేదల ఆరోగ్యానికి భరోసా లభిస్తుందని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అన్నారు.వినోదరాయునిపాలెం లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును ఎంపిపి అంజమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేయటం జరుగుతుందన్నారు.పేద బడుగు బలహీన మధ్యతరగతి వర్గాల వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు సీఎం వైఎస్ జగనన్న సురక్ష పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు.పైసా ఖర్చు లేకుండా గ్రామంలోనే కార్పొరేట్ వైద్యం అందిస్తున్న గొప్ప మానవతావాది జగన్ అని కొనియాడారు.

శ్రీ అభయాంజనేయ స్వామికి కుంభాభిషేకం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని ముండ్లమూరి వారి పాలెం అడ్డరోడ్డు పచ్చదొంక వద్ద ఉన్న అభయాంజనేయ స్వామికి బుధవారం టీటీడీ వేద పండితులు సీతారామాచార్యులు ఆధ్వర్యంలో అవినాష్ స్వామి, కోదండ రామాచార్యులు కుంభాభిషేకం వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ముండ్లమూరివారిపాలెం గ్రామానికి చెందిన మండ మల్లికార్జున సుమారు 12 లక్షల రూపాయలతో శ్రీ అభయాంజనేయ స్వామి వారికిఆలయాన్ని నిర్మించారు. మంగళవారం నుండి వేద పండితుల ఆధ్వర్యంలో కలశ స్థాపన, గణపతి హెూమం, శ్రీ సీతారామహెూమ హెూమాలు, బుధవారం పూర్ణాహుతి, అభయ ఆంజనేయ స్వామి వారి వాయు పునప్రతిష్ట శాస్త్రోక్తంగా నిర్వహించారు.

పేదరికం నుంచి విముక్తే ధ్యేయం

విశాలాంధ్ర-అద్దంకి : పేదరికం నుంచి పేదప్రజల విముక్తే ధ్యేయంగా ఐక్యతా విజయపదం యాత్ర లక్ష్యమని మాజీ ఏపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐఏఎస్ అధికారి జి.ఎస్.ఆర్.కె.ఆర్ విజయ్ కుమార్ అన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు అండదండగా నిలిచేందుకు విజయ్ కుమార్ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఐక్యతా విజయ పధం యాత్ర బుధవారం అద్దంకి చేరుకుంది. స్థానిక భవానీ సెంటర్ కూడలిలో ప్రజలను ఉద్దేశించి విజయ్ కుమార్ మాట్లాడుతూ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలకు ఏవిధంగా శాశ్వత పరిష్కారం చూపాలి,ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్న నిరుద్యోగ యువతకు పరిశ్రమలు స్థాపించి, వ్యాపారాలు నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించా లన్నారు. అవకాశాలకు, వనరులకు, సాధికారతకు, అధికారంలో భాగస్వామ్యానికి దూరంగా ఉన్న నిరుపేద, పేద జనానికి స్థిరాస్తి, సుస్థిర జీవనోపాధి ద్వారా నాణ్యమైన జీవితాన్ని ఇవ్వజూపేందుకే ఐక్యతా విజయపదం యాత్ర చేపట్టినట్లు తెలిపారు.

పచ్చని చిలుకలు తోడుంటే..ఆనందానికి ఇల్లు

విశాలాంధ్ర - రేపల్లె : పచ్చని చిలుకలు... తోడుంటే, పాడే కోయిల... వెంటుంటే భూలోకమే ఆనందానికి ఇల్లు.. లోకంలో కన్నీరింక చెల్లు అని జేసుదాస్ గానంలో వచ్చే మధుర గీతం మనసులను మైమరిపిస్తోంది. పచ్చని పైరులా పరుచుకున్న వందలాది రామ చిలకల సమూహం, అవిచేసే అల్లరి జంటలుగా నిలబడి చేసే కిల కిల ధ్వనులు మనసుకు ఆహ్లాదం కలిగిస్తాయి. పట్టణంలోని 21వ వార్డు ధూళిపాళ్లవారి వీధిలో నివసిస్తున్న షేక్ అసముద్దీన్ తన దాబాపైకి వస్తున్న వందలాది రామ చిలకలకు, బియ్యపు గింజలు, మంచి నీరు అందిస్తూ ఆనందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఆగష్టులో తమ దాబాపైకి 10 చిలుకలు రావటం చూసివాటికి బియ్యం మంచినీళ్లు అందించానని చెప్పారు. మరుసటి రోజు పదుల సంఖ్యలో, ఆ తరువాత వందల సంఖ్యలో చిలుకలు వచ్చాయన్నారు. వాటికి ప్రతి రోజు బియ్యం, సజ్జలు, జొన్నలు రాగులు వేస్తుండటంతో ఉదయం 6 గంటలకు వచ్చి 7 గంటల వరకు ఉంటాయని తెలిపారు. ఇలా ఆగష్టు నుండి నవంబరు వరకు ఉన్నాయని తరువాత కనిపించ లేదన్నారు. ఈ సంవత్సరం మరలా ఆగష్టు నుండి వస్తున్నాయని చెప్పారు. వందలాది చిలకల గుంపు రావటంతో ఆ ప్రాంతం పల్లెటూరి వాతావరణాన్ని సంతరించుకుందన్నారు. చిలుకలు ఇంటిపైకి రావడం ఆ ప్రాంతవాసులు అదృష్టంగా భావిస్తున్నారు. వందలాది చిలకలు డాబా పైకి వచ్చి గంటల తరబడి ఉండటం శుభసూచకం అంటున్నారు. వాటి రెక్కల చప్పుళ్ళుతో తమ చిన్ననాటి రోజులు గుర్తుకొస్తున్నాయని ఆ ఇంటి యజమానులు మైమరచిపోతున్నారు. పెరిగి పోతున్న వాయు కాలుష్యం, సెల్ ఫోన్ రేడియేషన్, పచ్చని చెట్లు కనుమరుగవుతున్న వేళ పక్షులు అంతరించిపోతున్నాయన్నారు. ఇలాంటి ఆహ్లాదకరమైన చిలకల గుంపును తన ఇంటిపై చూడవచ్చన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్ష

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్ష అని, ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇస్తున్నట్లు నియోజకవర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ అన్నారు.మండలంలోని సాల్మన్ సెంటర్ పంచాయితీ సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జా రుద్రమూర్తి పంచాయితీ భవన నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయల చెక్కును వెంకటేష్ చేతుల మీదుగా పంచాయితీకి అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కే.నేతాజీ,శివ పార్వతి,గవిని శ్రీనివాసరావు,ఆసాది అంకాలరెడ్డి, కావూరి రమణారెడ్డి, మందా సత్యం, వేంకట సుబ్బారావు, నాదెండ్ల కోటేశ్వరరావు,వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి

విశాలాంధ్ర - చీరాల : పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని చిత్తశుద్ధితో పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. చీరాల మసీద్ సెంటర్లో జరుగుతున్న సిమెంట్ కల్వర్టు, పనులు 31వ వార్డులో పార్క్ అభివృద్ధి పనులను కరణం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అధికారులు నాణ్యతలో లోపం లేకుండా అనుకున్న సమయానికి అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. పార్కు పనులు త్వరితగతిన పూర్తి చేసి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, డాక్టర్ అమృతపాణి,సల్లూరి అనిల్,మునిసిపల్ డి.ఈ ఐసయ్య,ఏ.ఈ కట్టా రవి,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం ద్వారా మేధస్సు

విశాలాంధ్ర - మార్టూరు : పుస్తక పఠనం ద్వారా మేదస్సు జ్ఞాపకశక్తి పెరుగుతుందని గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రముఖ కథారచయిత మంచికంటి వెంకటేశ్వరరెడ్డి అన్నారు.ఒంగోలు నుండి విజయవాడ మరో గ్రంథాలయ ఉద్యమ పాదయాత్ర బుధవారం మార్టూరుకు చేరింది.గతంలో మంచి కంటి గ్రంథాలయ ఉద్యమం కొరకు మోటర్ సైకిల్ యాత్ర చేసి రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలను దర్శించి, వాటి స్థితిగతులపై అధ్యయనం చేశారు.మార్టూరులో రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం నుంచి గ్రంథాలయం వరకు, అక్కడ నుండి పురవీధులలో నినదిస్తూ,ప్రతి ఇంటిలో పుస్తకాలు ఉండాలని, విద్యార్థులు తరచుగా గ్రంథాలయానికి వెళ్ళి జ్ఞానసముపార్జన చేయాలని, సెల్ ఫోన్ వదలి పుస్తకాలు చదువుకోవాలని, పుస్తకం ఒక మంచి మిత్రుడని ప్లెకార్డుల ద్వారా, నినాదాల ద్వారా ఉద్యమ ఆశయాలను తెలియచేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు పి.జె రామారావు,చావలి సుధాకర్ రావు, నల్లూరి క్రాంతి, మహమ్మద్ భాష విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికలను విద్యావంతులను చేయాలి

విశాలాంధ్ర - వేమూరు : బాలికలకు విద్యాబుద్దులు నేర్పించి చైతన్యవంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, సామాజిక న్యాయ సంస్థలకు ఉందని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికల చైతన్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల్లో విద్యా ప్రమాణాల పెంపుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు.సంస్థ ప్రోగ్రాం మేనేజర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికల్లో చైతన్యం పెంపొందించేందుకు తమ సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.బాలికల్లో విద్యా పరంగా అవగాహన కల్పించడంతో పాటు, బాల్య వివాహాల నిరోధానికి కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూపతి రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రవణమ్మ ,సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆహ్లాదకరంగా చదవడం మాకిష్టం

విశాలాంధ్ర - చీరాల : చీరాల శాఖ గ్రంధాలయంలో ఆహ్లాదకరంగా చదవడం మాకిష్టం కార్యక్రమం జరుగుతుందని గ్రంధపాలకురాలు ధనమ్మ తెలిపారు. దసరా సెలవులు సందర్భంగా శాఖ గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథపాల కురాలు ధనమ్మ మాట్లాడుతూ చదవడం ద్వారా విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెరుగుతుందని,విద్యార్థులతో నీతి కథలు, చదివించి వారి చేత మరల కథలు చెప్పిస్తున్నామన్నారు.పిల్లల ఉత్సాహం మేరకు బాటిల్ గేమ్,ఒంటికాలు మీద నిలబడడం మొదలైన ఆటలు ఆడించామని తల్లి దండ్రులు విద్యార్థులను గ్రంధాలయాలకు అలవాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి అన్నారు రెండవ రోజుబుధవారం మండలం లోని గొట్లగట్టు పంచాయితీ పరిధిలోని వెలుగొండరాయిని పల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అందరు బాగున్నారా సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అందర్నీ ఆప్యాయంగా పలకరించారు .

అభివృద్ధి జరగాలంటే టీడీపీకి ఓట్లు వేయండి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ప్రాంతంలోని ఊర్లు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. బుధవారం కనిగిరి మున్సిపాలిటీలోని చింతలపాలెం ఎస్సీ కాలనీ, గడ్డమీదిపల్లి కనిగిరి మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి, బిజ్జమవారిపల్లి, వెంకటేశ్వరపురం గ్రామాల్లో మన 'ఊరు మన ఉగ్ర' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడిని అక్రమ అరెస్టు చేయటంపై కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరించారు.

కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

విశాలాంధ్ర - చీరాల : చీరాల మండలం కావూరివారిపాలెం పంట పొలాల్లో ఇసుక అక్రమ రవాణా ఆపాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రంజిత్ భాషకు రైతుల పోరాట కమిటీ నాయకులు గ్రీవెన్స్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం మైరైన్,రెవెన్యూ అధికారుల యంత్రాంగం కదిలింది.ఈ సందర్భంగా కావూరివారిపాలెం రైతుల పొలాలలో రైతుల పోరాట కమిటీ నాయకుల ఆధ్వర్యంలో పొలాలో త్రవ్విన ప్రాంతాలను రోవర్లతో మైనింగ్ సర్వేయర్ కే భాస్కర్ రెడ్డి, మైనింగ్

టెక్నికల్ అసిస్టెంట్ రామకుమార్, వీఆర్వోలు నాగలక్ష్మి,సుబ్బారావు పలువురు అధికారులు సర్వే నిర్వహించారు.ఉదయం 11 గంటల నుండి ప్రారంభమైన సర్వే సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది.రైతుల భూములన్ని పరిశీలించి నివేదిక తయారుచేశారు. తమ భూములలో అధికార పార్టీ నాయకుల అనుచరులు అధికారుల అండతో గత కొంతకాలంగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయన్నారు.తాము ఎన్ని సార్లు అడ్డుకునే ప్రయత్నాలు చేసినప్పటికీ బెదిరింపులకు పాల్పడుతూ అన్ని అనుమతులు ఉన్నాయంటూ యథేచ్ఛగా అక్రమ రవాణా కొనసాగిస్తున్నారని ఆ ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా రైతుల పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ త్రవ్వకాలు జరపటం చట్టరీత్యా నేరమని అలాంటి భూములలో మైనింగ్ అనుమతులు పేరుతో ఇస్టానుసారంగా త్రవ్వకాలు జరిపడంతో భూమిలో ఊట లేక రైతుల పంటకు నీరు లేక ఎండిపోయే పరిస్థితులు వచ్చాయన్నారు. తక్షణమే ఇసుక అక్రమ తవ్వకాలను నిలిపివేసి రైతులకు న్యాయం చేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతుల పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతుల పోరాట కమిటి నాయకులు పి కొండయ్య,అంకమ్మరావు శ్రీనివాసరావు బుల్లి వెంకయ్య రాజశేఖర్ ప్రతాపు పోలిరెడ్డి సురేష్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన బాపట్ల జిల్లా, మంతెనవారిపాలెం సబ్.డి. ఇలాకా, పిట్టలవానిపాలెం(మం), యాజలి గ్రామ కాపురస్తులు యిక్కుర్తి లక్ష్మయ్యగారి కుమారుడు కోటయ్య గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు పేరుతో డి.16-06-2006వ దఖలు దస్తావేజు నెం.1207/ 2006 యస్.ఆర్.ఓ.పిట్టలవానిపాలెంలో రిజిష్టరు కాబడిన దస్తావేజును మరియు మరికొన్ని కాగితములు గల కవరును తీసుకొని డి.16-10-2023వ కర్లపాలెంకు జిరాక్స్ నిమిత్తం వెళ్ళి తిరిగి ఇంటికి వెళ్ళు క్రమంలో చూసుకొనగా సదరు పైతెలిపిన ఒరిజినల్ దఖలు దస్తావేజు కనిపించలేదు అచుట్టు ప్రక్కల ఎంత విచారించిననూ దొరికియుండలేదు. కావున ఎవరికైనా సదరు దస్తావేజు దొరికినయెడల నాకుగాని, నా క్లయింటుకుగాని అందజేసినవారికి తగినబహుమతి ఇవ్వబడును. అట్లుగాక ఎవరైనా సదరు దస్తావేజును దుర్వినియోగ పరచినయెడల నాక్లయింటు తీసుకొను చట్ట పరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులుకాగలరు.

షెడ్యూలు:గుంటూరు డి॥,ప్రస్తుతం బాపట్ల డి॥,మంతెనవారి పాలెం సబ్.డి॥,యాజలి గ్రామం,డి.నెం.700రు య.10-30 సెంట్లులో య.3-22సెంట్లులో య.2-22సెంట్లు మాగాణి భూమి.

V. NAGESWARA RAO, Advocate
Guntur. Cell :9032061847